క్లుప్తంగా

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగికి సన్మానం



వనపర్తి టౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో 30ఏళ్లు డ్రైవర్‌గా సేవలందించి రిటైర్డ్ అయిన బుచ్చన్న గౌడ్ దంపతులను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులను సరీ్వస్‌లో ఉన్న ఉద్యోగులు ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు గోపి గౌడ్, జీఎస్ శ్రీనివాసులు, క్రాంతిగౌడ్, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను తగ్గించాలని ధర్నా




ఆత్మకూర్: ప్రభుత్వం 40 ఏళ్ల క్రితం ఇచ్చిన 75 గజాల స్థలంలో నిర్మించుకున్న ఇళ్లకు ఇంటి పన్నులు తగ్గించాలంటూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం సంజయ్‌నగర్ కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. రూ.800 ఉన్న పన్నును ఏకంగా రూ.3,500 పెంచడం సమంజసం కాదన్నారు. భువన్ సర్వే పేరిట 40 ఏళ్ల తర్వాత తమకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సద్దల వెంకట్రాములు, బాలకృష్ణ, రఘు, శంకర్, శివ, కొండన్న, రాజశేఖర్, షాకీర్, భారతీయుడు, శ్రీను, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

వరుణదేవా.. కరుణించు



ఆత్మకూర్: మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతున్నాయని.. పశువులు, పక్షులు తాగునీటి కోసం అల్లాడిపోతున్నాయి కరుణించి వర్షాలు కురిపించు వరుణ దేవుడా అంటూ రైతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన రైతులు, ఎడ్లబండ్లల్లో, ట్రాక్టర్లలో కృష్ణానదికి వెళ్లి పవిత్ర జలాలను బిందెల్లో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం కృష్ణా జలాలతో గ్రామంలోని ఆలయాల్లో విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించి, వర్షాలు కురువాలని పూజలు చేశారు.

బోరు డ్రిల్లింగ్ ప్రారంభం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం గ్రామంలో తాగునీటి బోరు వేయడానికి జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ తన నిధుల నుంచి రూ 1.50లక్షల కేటాయించారు. శనివారం సర్పంచ్ నాగన్న బోరు డ్రిల్లింగ్ ప్రారంభించారు. తాగు నీటి బోరుకు నిధులు కేటాయించిన జెడ్పీటీసీ కాంగ్రెస్ నాయకులు చిన్నాగౌడ్, వెంకటయ్య నాయుడు, శంకర్‌నాయుడు, రాఘవేంద్ర, శ్రీనివాస్‌గౌడ్, కుమ్మరి దశరథ కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు



వనపర్తి టౌన్: ఇటీవలే ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఫ్లయింగ్ ఆఫీసర్‌గా నియమితులైన నిఖిల్ సాయిని శనివారం జిల్లా కేంద్రంలోని అతడి ఇంటిలో మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు వాసంతి శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ... లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. అదేవిధంగా నిఖిల్ సాయిని, తల్లిదండ్రులను కలెక్టర్ తేజస్ నందులాల్‌పవార్ తన చాంబర్‌లో, 19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసీ కృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, సత్యమ్మ, బీఆర్ఎస్ నాయకులు స్టార్ రహీం, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, పరంజ్యోతి, అవుల రమేష్, సదుర్ల రమేష్, మౌలాలి యాదవ్, తిరుపతి నాయక్, గిరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులది ఉన్నతమైన పాత్ర



కొత్తకోటలో..



వనపర్తిలో డాక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

వనపర్తి: సమాజంలో వైద్యుల పాత్ర అమూల్యమైందని, వారిని ఏడాదికోసారైనా గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ చల్మారెడ్డి, డాక్టర్ మురళీధర్, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ శారద, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ ప్రత్యూష తదితరులును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, బైరోజు చంద్రశేఖర్, సత్తార్, పోచ రవీందర్‌రెడ్డి, నరేశ్‌కుమార్, రాజారాంప్రకాశ్, చంద్రశేఖర్, రాములు, నాగేంద్రం, ప్రేమ్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: కనిపించని దేవుళ్లు డాక్టర్లు అని మున్సిపల్ చైర్‌పర్సన్ సుఖేశిని అన్నారు. ఏడో వార్డు ఇన్‌చార్జ్ సుభాష్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ పట్టణంలోని పలువురు డాక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు విశ్వేశ్వర్, కౌన్సిలర్లు తిరుపతయ్య, రాములుయాదవ్, నాయకులు అయ్యన్న, రవీందర్‌రెడ్డి, వినోద్ సాగర్, పెంటన్నయాదవ్, కిరణ్ ఉన్నారు.

అమరచింత: పట్టణంలో వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్లను శనివారం గౌడసంఘం, దేశాయి ప్రకాష్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ముందున్న డాక్టర్లు భగవంతునితో సమానమన్నారు. కార్యక్రమంలో శ్రీలన్‌గౌడ్, కమలాకర్ గౌడ్, రామన్‌గౌడ్, కలాంపాషా ఉన్నారు.

వనపర్తి టౌన్: దేవుడి తర్వాత చేతులెత్తి మొక్కేది డాక్టర్‌ని మాత్రమేనని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో డాక్టర్స్ డే ని టీజీఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సునందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, డాక్టర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్లు డాక్టర్ హరీష్‌సాగర్, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ రోహిణి, సంగీత, సుజాతను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, నాయకులు చీర్ల నాగేంద్రం సాగర్, బండారి శ్రీనివాసులు, గంధం నాగరాజు, డప్పు నాగరాజు పాల్గొన్నారు.



అమరచింతలో..



వనపర్తి మెడికల్ కళాశాలలో..

3న కలెక్టరేట్ ఎదుట ధర్నా



అమరచింతలో మాట్లాడుతున్న అజయ్

అమరచింత: గుడిసెలు నిర్మించుకున్న పేదలకు ఇంటి స్థలాలతో పాటు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపచేయాలని కోరుతూ ఈనెల 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ తెలిపారు. శనివారం పట్టణంలోని దుంపాయికుంటలో గుడిసెలు నిర్మించుకున్న నిరుపేదలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 68 సెంటర్లలో పేదలు వేసుకున్న గుడిసెల లబ్ధిదారులందరికీ పట్టాలు పంపిణీ చేసి గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్‌ల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాసన్న, వసంత, కవిత, చిట్టెమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

పాన్‌గల్: పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 3వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక మండల కన్వీనర్ దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన వారికి ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు, దళితబంధు, బీసీలకు రూ.లక్ష చేయూత, రైతులకు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూ పంపిణీ వంటి వాటిని అమలు చేయాలనే డిమాండ్‌తో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ధర్నాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

వీపనగండ్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక కన్వీనర్ బాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అర్హులైన వారికి రేషన్‌కార్డు, పింఛన్, దళితబంధు, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫీ తదితర హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. కార్యక్రమంలో మురళి, మహెబూబ్ పాష పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అమరచింత: పట్టణంలోని బీసీకాలనీలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి ధూపదీప నైవేద్య పథకంలో చోటు కల్పించాలని కోరుతూ కాలనీవాసులు

ఎమ్మెల్యేకు వినతి

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహులుగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి శనివారం మక్తల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ బాగోగులతో పాటు నిర్వహణ కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖకు సిఫారసు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలనీ వాసులకు హామీ ఇచ్చారని తెలిపారు. గతంలో ఆలయ అభివృద్ధికి రూ.ఐదు లక్షలు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పారుపల్లి చింతన్న, పోబ్బతి వెంకటస్వామి పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే అభివృద్ధి పథకాలు



జూరాలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



వనపర్తిలో ప్రచారం చేస్తున్న నాయకులు

వనపర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయిన నిధులను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా సీఎం కేసీఆర్ ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వనపర్తి మండల ఇన్‌చార్జ్ కృష్ణ ఆరోపించారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని, ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తానన్న కేసీఆర్ మాటలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జ్ పెద్దిరాజు, నాయకులు పసుపుల సుదర్శన్, గణేష్, తిరుపతయ్య, లక్కి, శివ, విజయ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనను సాగనంపుదాం..

ఆత్మకూర్: రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకు వీడ్కోలు చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్‌జీ, మండల అధ్యక్షుడు ఎద్దుల రాజు, బూత్‌లెవల్ అధ్యక్షుడు తెలుగు రాజు అన్నారు. శనివారం మండలంలోని జూరాలలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వందలాది పథకాలు ప్రవేశపెడుతుందని, ఆ పథకాలను తాము చేపడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు పరశురాం, గోపి, చెన్నయ్య, రవి తదితరులు ఉన్నారు.

కుల వృత్తిదారులకు అండగా ప్రభుత్వం

ఖిల్లాఘనపురం: కుల వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లో బట్టలు ఉతికే కాంట్రాక్టు పని కేవలం రజకులకే ఇవ్వాలని జీఓ నెంబర్ 102ను విడుదల చేసిందని కొనియాడారు. జీఓ విడుదల చేయడంపై రాష్ట్రంలోని రజకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వెనుకబడిన బీసీ కులాలకు రూ.లక్ష రుణం ఇచ్చి ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, పాపన్న మన్నెం, రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం



కాంగ్రెస్ జెండా కట్టకు రంగులు అద్దుతున్న నాగరాజుగౌడ్

అమరచింత: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగలకు సర్వం సిద్ధం చేస్తున్నామని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ తెలిపారు. మండలంలోని కొంకన్‌వానిపల్లి, పాంరెడ్డిపల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ జెండా కట్టల మరమ్మతుతో పాటు రంగులు వేయించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మతిలేని మాటలు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే అన్న విషయం ప్రజలకు ఇప్పటికే అర్థం అయ్యిందనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గతంతో చేసిన పనులే నేటికి పదిలంగా దర్శన మిస్తున్నాయని తెలిపారు. నాడు ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇచ్చిన ఇళ్లు తప్ప ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఇళ్లు, ఇంటి స్థలాలు ఇచ్చిన దాఖాలాలు లేవని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, నాయకులు మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, పోసిరిగారి విష్ణు, మన్యపురెడ్డి, బీసీరెడ్డి, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధి కోసమే సహకార సంఘాలు



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

వనపర్తి: వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసమే ప్రాథమిక సహకార సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని నాగవరం పీఏసీఎస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో ఏడు రంగుల జెండాను ఆవిష్కరించారు. రైతులకు పంట రుణాలతో పాటు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందజేస్తూ.. వారు పండించిన పంటల ఉత్పత్తులను సైతం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రైతులకు అందించే సేవలను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఈఓ కృష్ణయ్య, సిబ్బంది గోవింద్, రమాదేవి, భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

అడ్డాకుల: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్ కోరారు. మూసాపేట మండలం జానంపేట గ్రామంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, మండల ముఖ్య నాయకులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యున్నతికి అందరు కృషి చేయాలని సూచించారు. అనంతరం గాయకుడు సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మ యాదవ్, విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, నాయకులు కొండయ్య, మల్లయ్య, వెంకటయ్య, శేఖర్, రఘుపతిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




శ్రీరంగాపురం అంగన్‌వాడీ కేంద్రం 3 పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న టీచర్

పాన్‌గల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారంతండా సర్పంచ్ రంగానాయక్ అన్నారు. శనివారం మండలంలోని అన్నారంతండా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని పకడ్బందీగా పంపిణీ చేయాలని, వాటితో పాటు ఆకుకూరలు, పండ్లు తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 3వ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం గురించి టీచర్ మంజుల రాణి లబ్ధిదారులకు వివరించారు. అనంతరం ఏడు నెలల చిన్నారుల నుంచి ఐదేళ్ల లోపు చిన్నారుల ఎత్తు, బరువులు కొలిచారు. బరువు తక్కువ ఉన్న చిన్నారులు, గర్భిణులకు గుడ్లు, బాలామృతం అందించారు. కార్యక్రమంలో అనురాధ, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యురాలు సుజాత పాల్గొన్నారు.

'జీపీ' కార్మికులను పర్మినెంట్ చేయాలి



అమరచింతలో వినతిపత్రం ఇస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆత్మకూర్: గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి రాజు డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్మికులకు జీఓ నం.60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు ప్రమాదాల్లో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. డిమాండ్లను నేరవేర్చని పక్షంలో జులై 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా సమ్మెను చేపడుతామన్నారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓకు అందజేశారు. కార్యక్రమంలో నాగన్న, రమేష్, బాలకృష్ణ, రాజు, తేజ, దేవన్న, శ్రీను, చెన్నప్ప, కార్మికులు ఉన్నారు.

అమరచింత: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జీఓ నం.60 ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాజు, సురేష్, నాగన్న, మొగిలి, శ్రీను, బాలస్వామి, రామచంద్రి, కురుమన్న, కతలన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

అడ్డాకుల: మండల కేంద్రంలోని మాతృశ్రీ పాఠశాల వద్ద ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ మండల యువత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నట్లు వివరించారు. మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కందూర్ సర్పంచ్ శ్రీకాంత్, యువత నాయకులు బాలరాజు, మహేష్ యాదవ్, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని గట్లఖానాపూర్‌కు చెందిన శంకర్ (50) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. బాధిత కుటుంబ పరిస్థితిని స్థానిక టీఎమ్మార్ యువజన సభ్యులు ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మేఘారెడ్డి దహన సంస్కారాల కోసం రూ.5వేలు పంపించారు. టీఎమ్మార్ యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, శేఖర్, దాస్, శ్రీను, నర్సింహ తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: మండలంలోని బండపల్లికి చెందిన పెరుమాళ్ల శివయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా..



ఆత్మకూర్‌లోని పరీక్షా కేంద్రం వద్ద..



చిన్నారిని చూసుకుంటున్న మేనమామ శివకృష్ణ



ఖిల్లాఘనపురంలో గుర్తింపు కార్డు లేకపోవడంతో అభ్యర్థిని గేటు బయట నిలిపివేసిన తనిఖీ సిబ్బంది

ఆత్మకూర్: గ్రూప్ 4 పరీక్షలు శనివారం పట్టణంలో ప్రశాంతంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంవీరామన్ హైస్కూల్, శ్రీవాణిహైస్కూల్, విశ్వభారతి హైస్కూల్, వికాస్ కళాశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఐదు సెంటర్లలో మొత్తం 1,752 మంది అభ్యర్థులకు గానూ 1,427 మంది హాజరుకాగ, 325 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు తహసీల్దార్ సింధూజ తెలిపారు.

అమరచింత: పట్టణంలోని డీఎంఆర్ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కేంద్రంలో మొత్తం 288 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. మొదటి పేపర్‌కు 231 మంది విద్యార్థులు హాజరు కాగా 57 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండో పేపర్‌కు 232 మంది విద్యార్థులు హాజరు కాగా, 56 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ బాలస్వామి తెలిపారు. లైజన్ ఆఫీసర్ బాలనాగరాజుతో పాటు 14 మంది ఇన్విజిలేటర్లు, 10 సిబ్బంది పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని గ్రూప్ 4 సెంటర్‌కు మొత్తం 240 మందిని కేటాయించగా 198 మంది పరీక్ష రాశారని, 42 మంది గైర్హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల నిర్వహణ అధికారి రాధ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఇన్‌చార్జ్ తహసీల్దార్ పరమేశ్వర్, ఎంపీడీఓ విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. కాగా అభ్యర్థి చందనకు ఐడీ ప్రూఫ్ లేకపోవడంతో కొంత సేపు గేటు బయటే ఉంచారు. చివరకు ఐడీ ప్రూఫ్ తీసుకురావడంతో పరీక్ష సెంటర్‌లోకి అనుమతించారు.